# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 295 పేజీలు - 6 ఆదివారం 15 సెప్టెంబర్ 2024

విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.

## మోడీ ఇంట్లో కొత్త జీవి

### ●లేగదూడ ఫోటోను షేర్ చేసి ప్రధాని



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్ 14:** మా ఇంట్లో కొత్త వ్యక్తి వచ్చి చేరిందంటూ ప్రధాని మోడీ వీడియో విడుదల చేశారు. ఢిల్లీలోని లోక్ కల్యాణ్ మార్గ్ లో ప్రధాన మంత్రి అధికారిక నివాసం ఉన్న విషయం తెలిసిందే. తన నివాసంలో ఉన్న ఓ ఆవు చిన్ని లేగ దూడకు జన్మనిచ్చి ంది ఆ దూడకు మోదీ నామకరణం కూడా చేశారు. దూడ నుదుటిపై కాంతికి చిహ్నంగా ఒక ప్రత్యేకమైన గుర్తు ఉంది. ఈ విశిష్ట లక్షణాన్ని పురస్కరించుకుని దానికి ప్రధాని మోదీ 'దీప్‌జ్యోతి'అని పేరు పెట్టారు. తన నివాసంలో లేగదూడకు శాలువా కప్పి ప్రత్యేక పూజలు కూడా చేశారు. అందుకు సంబంధించిన వీడియోను పోస్టు చేశారు. వీడియోలో ప్రధాని మోదీ.. లేగదూ దను ముద్దాడుతూ కనిపించారు. ప్రస్తుతం ఈ వీడియో నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది.

## ప్రొఫెట్ ఫర్ ద వరల్డ్ పుస్తకం

# ఆవిష్కరించిన రేవంత్



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్14:** అన్ని మతాలు చెప్పింది ఒక్కటేనని, అందరం కలిసిమెలిసి శాంతియుతంగా ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. హైదరాబాద్‌లోని ఆరాంఘర్‌లో రచయిత మౌలానా రెహమాన్ రాసిన ' ప్రొఫెట్ ఫర్ ద వరల్డ్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఇది అందరూ చదవాల్సిన పుస్తకమన్నారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ బోర్డు అధ్యక్షుడు మన నగరవాసి అయినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.' అశోక్, నేను లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు ఆయన గిరిజనులు మైనార్టీల గురించి మాట్లాడుతుంటే చాలా సంతోషంగా ఉండేది. అసదుద్దీన్ ఓవైసీ కొన్నిసార్లు కాంగ్రెస్‌ను విమర్శించినా సంతోషంగా అనిపించేది. ఎందుకంటే విమర్శించేది నా సోదరుడే కాబట్టి. ప్రస్తుతం లోక్‌సభలో ప్రజల గొంతు వినిపించే వారు తక్కువగా ఉన్నారు. జైపాల్‌రెడ్డి లాంటి నాయకులు ఇప్పుడు లేరు. ఎన్నికల సమయంలోనే అసద్ భాయ్‌తో కొట్లాట. ఆ తర్వాత నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు మంచి చేయడమే మా లక్ష్యం. నగర అభివృద్ధికి కలిసి పని చేయాలి. మూసీ నదిలోకి నగరంలోని చెత్తంతా వస్తోంది. దాని ప్రక్షాళనకు మీ సూచనలు స్వీకరిస్తాం' అని రేవంత్ రెడ్డి అన్నారు.

# ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం దారుణం

- శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తాం
- సీఎల్పీని విలీనం చేసుకుని విపక్షం లేకుండా చేసిన ఘనులు
- ప్రతిపక్షం అంటే గౌరవం ఉందన్న డిప్యూటి సిఎం భట్టి
- మేడారం గ్రామంలో సోలార్ పైలెట్ ప్రాజెక్టుకు ఎంపిక
- బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకుంటే మాకేం సబంధం అన్న శ్రీధర్ బాబు



**తొలి అక్షరం/కరీంనగర్,సెప్టెంబర్14:** బాధ్యతగల ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం బాధ కలిగించిందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పర్యటన సందర్భంగా.. ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, అరెకపూడి గాంధీ వ్యవహారంపై స్పందించారు. ఎమ్మెల్యేలు రోడ్డెక్కి కొట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం ఏం చేయాలో అది చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాన్ని గౌరవించాలని ఉపేక్షించాం. గత భారాస ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ప్రతిపక్ష హోదా లేకుండా సీఎల్పీ సీటును సైతం గుంజుకున్నారు. వాళ్ల మాదిరిగా మేము ప్రవర్తించడం లేదు. అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు వినిపించాలని కోరుకుంటున్నాం. ప్రతిపక్ష నేతలంటే మాకు గౌరవం ఉంది. అసెంబ్లీలో అధికార పార్టీ ఎవరో.. ప్రతిపక్ష పార్టీ ఎవరో స్పీకర్ వెల్లడించారు. శాంతిభద్రతలు కాపాడటం మా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత. భాజపా ఉనికి కోసం రాజకీయ డ్రామాలు ఆడుతోందని భట్టి విక్రమార్క విమర్శించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల అకాంక్షలను..చట్టాలుగా మార్చి పాలన కొనసాగిస్తున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి వివరాలు 2లో




# కామ్రేడ్ ఇక సెలవు..

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్14:** వామపక్ష యోదుడు సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి అంతియయాత్ర ముగిసింది. ఆయన భౌతికకాయన్ని ఢిల్లీలోని ఎయిమ్స్ కు అప్పగించారు.అంతకు ముందు ఢిల్లీలోని ఏకేజీ భవన్ లో ఉదయం 11గంటల నుండి 3.00గంటల వరకు ఆయన భౌతికకాయన్ని సందర్శానర్థం ఉంచారు. అనంతరం పొలిట్ బ్యూరో సభ్యులు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు తుది వీడ్కోలు పలుకుతూ రెడ్ సెల్యూట్ చేశారు. తరువాత ఏకేజీ భవన్ నుండి ఢిల్లీ ఎయిమ్స్ వరకు ఏచూరి అంతిమయాత్ర నిర్వహించారు. తమ సహచర కామ్రేడ్ అంతిమవీడ్కోలు పలుకుతూ పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాశ్ కారత్, పినరయి విజయన్, మాణిక్ సర్కార్, బృందకారత్, ఎంఎ బేబీ, బీవీ రాఘవులు, సుభాషిణీ అలీ, తపన్ సేన్, విజయరాఘవన్, సూర్యాప్రకాశ్ మిశ్రాలు ముందుండి అంతిమయాత్రను నడిపించాడు. తరువాత భోదన, పరిశోధన నిమిత్తం ఎయిమ్స్ కు అప్పగించారు.జేఎన్ యూ విధ్యార్థి సంఘ నేతగా, ఉత్తమ పార్లమెంటేరియన్ గా, సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా గొప్ప పోరాట స్ఫూర్తిని, రాజకీయ దక్షతను ప్రదర్శించిన ఏచూరి దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకుని వెళ్లిపోయారు.అల్విదా కామ్రేడ్... అల్విదా..

## అసమర్థుడి జీవన యాత్రలా

# రేవంత్ పాలన

- పాడిని హౌజ్ అరెస్ట్ చేయించి దాడి చేశారు
- దాడి సమయంలో ఉన్న పోలీసులను సస్పెండ్ చేయాలి
- వందరోజుల్లో గ్యారెంటీలు అని తోక ముడిచారు
- అన్నివర్గాలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి
- కాళ్లు పట్టుకుని ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నారు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ డిమాండ్



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్14:** రాష్ట్రంలో అసమర్థుడి జీవన యాత్రలా రేవంత్ పాలన నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రెచ్చిపోయి విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అమెరికా నుంచి హైదరాబాద్ తిరిగొచ్చిన కేటీఆర్.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. సీఎం రేవంత్ రెడ్డి, అరికెపూడి గాంధీలపై ఘాటైన పదజాలంతో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసి, పోలీసులే దాడి చేయించారని ఆరోపించారు. పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తొమ్మిదిన్నర నెలలుగా అసమర్థుడి జీవనయాత్రలా రేవంత్ ప్రభుత్వం కొనసాగుతుందని విమర్శించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి, రెండు లక్షల ఉద్యోగాలు అని చెప్పి అన్ని వర్గాలను రేవంత్ రెడ్డి మోసం చేశారని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా ఎమ్మెల్యేల ఇంటికి చేరి, కాళ్లు పట్టుకొని మరీ కండువాలు కప్పుతాడని కేటీఆర్ విమర్శించారు. పదిమంది ఎమ్మెల్యేలు పోయారు, ఇంకా వస్తారు అని కాంగ్రెస్ మంత్రులు నుంచి ఎమ్మెల్యేల వరకు మాట్లాడుతున్నారని అన్నారు. హైకోర్టు తీర్పు తర్వాత కాంగ్రెస్‌లో భయం వివరాలు 2లో

# హైడ్రా ముమ్మాటికీ చట్టబద్ధ సంస్థనే

- టాస్క్‌ఫోర్స్ తరహాలో అధికారాలు
- త్వరలోనే ఆర్డినెన్స్ కూడా రాబోతోంది
- కమిషనర్ రంగనాథ్ వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 14:** జీవో 99 ద్వారా జులై 19న హైడ్రా ఏర్పాటు చేశారని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు."హైడ్రా చట్టబద్ధతపై కొందరు ప్రశ్నిస్తున్నారు.. ఇది చట్టబద్ధమైనదే. కార్యనిర్వాహక తీర్మానం ద్వారానే ఏర్పాటు చేశారు. దీనికి చట్టబద్ధత కల్పిస్తూ అక్టోబర్ నెల లోపు ఆర్డినెన్స్ రానుంది.విశేష అధికారాలు కూడా రాబోతున్నాయి. 6 వారాల తర్వాత అసెంబ్లీలో హైడ్రా బిల్లు వస్తుంది. మున్సిపాలిటీలు, నీటిపారుదల, రెవెన్యూ శాఖలకు సహకారం అందిస్తాం. గ్రేహౌండ్స్, టాస్కోర్స్ తరహాలో హైడ్రా పనిచేస్తుంది" అని రంగనాథ్ తెలిపారు.

## మాజీ చీఫ్ సెక్రటరీకీ

# సీఐడీ నోటీసులు

2లో

## ఖైరతాబాద్ వినాయకుడి దర్శనానికి పోటెత్తిన భక్తులు

## మజ్లిస్‌కు భయపడుతున్న సిఎం రేవంత్



## మంథనిలో సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రారంభించిన రాష్ట్ర మంత్రి




**తొలి అక్షరం/మంథని,సెప్టెంబర్14:** మంథని పట్టణంలో గిట్లస్ హబ్ హైదరాబాద్ కు చెందిన సెంటిలియన్ నెట్వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాఫ్ట్ వేర్ నూతన బ్రాంచ్ ను ప్రారంభించిన రాష్ట్ర ఐటీ శాఖ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.చైర్ పర్సన్ పెంద్రు రమ,సురేష్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 20న తెలంగాణ కేబినేట్ భేటీ

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్14:**తెలంగాణ మంత్రివర్గం సమావేశం ఈ నెల 20న జరుగనుంది. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రిమండలి భేటీ అవుతుంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో వరదలు, కేంద్ర ప్రభుత్వ సాయంపై చర్చించనున్నారు. అదేవిధంగా హైడ్రా పని విధానం, హైడ్రా చట్టబద్ధతకు ఆర్డినెన్స్ తీసుకొచ్చే అంశంపై చర్చిస్తారు. బీసీ రిజర్వేషన్, కులగణన, 200 పంచాయతీయల ఏర్పాటుపై ఆర్డినెన్స్ తీసుకొచ్చే అంశం చర్చకు రానుంది. దీంతోపాటు రుణమాఫీ, రైతుభరోసాపై మంత్రివర్గం చర్చించే అవకాశం ఉంది.

## వ్యవసాయ శాఖ సలహాదారుగా పోచారం బాధ్యతలు

**- అభినందించిన మంత్రి పొన్నం తదితరులు**



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్14:** తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారుగా పోచారం శ్రీనివాసరెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్ ఉద్యానవన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. పోచారం శ్రీనివాసరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.దేశానికి, రాష్ట్రాని రైతే వెన్నుముక... అలాంటి రైతు కష్టాలను తీర్చేలా ప్రభుత్వం, అధికారులు కృషి చేయాలని పోచారం కోరారు. వ్యవసాయదారుడు దేశానికి అన్నం పెట్టేవాడని, ఆయనను సరిగ్గా చూసుకుంటే దేశ ప్రగతి సుభిక్షంగా ఉంటుందన్నారు. ఆర్థిక పరిస్థితులు సరిగ్గా లేకపోయినా.. రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ, రైతు భరోసా పథకాలు, ప్రాజెక్టులు పూర్తి వంటి వాటికి సీఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేసిన అనుభవంతో సలహాలు ఇస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## శ్రీజ డెయిరీతో హరీష్ రావు అక్రమాలు

**- మదర్ డెయిరీ విజేతలకు మంత్రి కోమటిరెడ్డి అభినందనలు**

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్14:** మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావుపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. శ్రీజ పాల ఉత్పత్తి కేంద్రం హరీష్‌రావు బినామీ అని.. ఆ పేరుతో ఆయన చేసిన మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని ఆరోపించారు. నల్గొండ, రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల మదర్ డైరీ ఎన్నికలు శనివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో గుడిపాటి మధుసూదన్ రెడ్డి మదర్ డైరీ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. చైర్మన్‌గా ఎంపికైన మధుసూదన్ రెడ్డికి, ఈ ఎన్నికలో గెలిచిన ఆరుగురు డైరెక్టర్లకు ఎన్నికల అధికారితో కలిసి సర్టిఫికెట్‌లను మంత్రి కోమటిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఈ ఎన్నికల్లో 6కు 6 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలిచిందని తెలిపారు.. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో అన్ని ప్రభుత్వ స్కూళ్లు, హాస్టళ్లు, హాస్పిటళ్లకు మదర్ డైరీ పాలు సరఫరా చేయాలని... ఆ రెండు జిల్లాల కలెక్టర్లకు మంత్రి కోమటిరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మదర్ డైరీ పాలు ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌లను మంత్రి కోమటి రెడ్డి కోరారు. యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి మదర్ డైరీ నుంచే లడ్డూల తయారీకి అవసరమయ్యే నెయ్యిని అందజేయాలని మంత్రి కొండా సురేఖకు తెలిపారు. దీంతో పాటు బీఆర్ఎస్ ప్రభుత్వంలో జారీ చేసిన పాత జీవోను వెంటనే రద్దు చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. యాదగిరిగుట్ట, వేములవాడ దేవస్థానాలకు లడ్డూల తయారీకి మదర్ డైరీ నుంచి నెయ్యి తరలింపును వెంటనే ప్రారంభించాలని మంత్రి కొండా సూరేఖను కోరారు ఇలా చేయడం ద్వారా రూ. 60 కోట్ల అప్పులో ఉన్న మదర్ డైరీ అప్పును త్వరగా తీర్చే అవకాశం ఉందని అన్నారు.

# ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం దారుణం

(మొదటి పేజీ తరువాయి)

విక్రమార్క అన్నారు. దశాబ్ద కాలంగా పెండింగ్ లో వున్న ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు గ్రామ ప్రజలకు 18 కోట్ల రూపాయలను అందజేశామని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా రుణమాఫీ విషయంలో రాజీపడే ప్రసక్తి లేదన్నారు. రైతులకు ఇన్స్యూరెన్స్ డబ్బులను ప్రభుత్వమే చెల్లిస్తుందన్న భట్టి... 2030 వరకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా 20 వేల మెగవాట్ల విద్యుత్ ఉత్పత్తి దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా రైతులకు ఆదాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పైలట్ ప్రాజెక్టుగా 30 గ్రామాలకు ప్రభుత్వ ఖర్చుతో వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ పవర్ అందించనున్నామన్నారు. మేడారం గ్రామాన్ని సోలార్ పవర్ పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేస్తున్నామని తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా 18 వేల కోట్ల రూపాయలను 15 రోజుల్లో రైతుల ఖాతాల్లో వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్న భట్టి ఎల్లంపల్లి ముంపు గ్రామస్తులకు పెండింగ్ లో ఉన్న 18 కోట్ల రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఆదిలాబాదు నుండి ఖమ్మం వరకి పాదయాత్ర చేసానని, మీ అందరి ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రజల ఆశయాలని చట్టాలుగా మార్చి పని చేస్తుంది మా ప్రభుత్వమని, ప్రాజెక్టుల కొసం భూములని ఇచ్చిన వారికి గౌరవం ఇవ్వాలి.అందుకే నిధులు విడుదల చేస్తున్నామన్నారు. రెండు లక్షలు రుణమాఫి చేస్తానని మాట ఇచ్చాం చేసి చూపామని, హామీ ఇవ్వకున్నా 2 లక్షల పైన ఉన్న పంట రుణాలను మాఫీ చేయాలని నిర్ణయించామని, లక్ష రుణమాఫి చేస్తానని మోసం చేసింది నాటి బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. రుణమాఫీపై బీఆర్ఎస్ మాట్లాడే మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన మండిపడ్డారు. రెండు లక్షల పైన ఉన్నవారికి కూడ వెసులుబాటు కల్పించే యత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు. అంతేకాకుండా.' ఓడిపోయిన కూడ రోడ్ల మీదకి వచ్చి బిఆర్ఎస్ ఆందోళన చేస్తుంది. పంటలతో పాటుగా పవర్ ఉత్పత్తి ద్వారా రైతుకు ఆదాయం సమకూరే ఏర్పాటు చేస్తాం. మేడారం గ్రామానికి సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేస్తాం. భవిష్యత్తులో విద్యుత్ రంగంలో తెలంగాణని మోడల్ గా తయ్యారు చేస్తాం. పత్తిపాక రిజర్వాయర్ కోసం బడ్జెట్ లో ప్రతిపాదించాము.త్వరలోనే పనులు మొదలు పెడతాం. ' అని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఇద్దరూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకుంటే.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు సీరియస్ అయ్యారు. ఆ ఇద్దరూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే.. వారి అంతర్గత విభేధాలతో కొట్టుకున్నారని క్లారిటీ ఇచ్చారు. పత్తిపాక రిజర్వాయర్‌ని ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. పనులు మొదలు పెడుతామన్నారు. పత్తపాక రిజర్వాయర్‌కి ఈ బ్జడెట్‌లో డబ్బులు కెటాయించామన్నారు. అర్థిక మంత్రిగా భట్టి ఈ రాష్ట్రంని బడ్జెట్ పరంగా గాడిలో పెడుతున్నారని అన్నారు. సాంకేతికపరమైన ఇబ్బందులు ఉంటే తప్ప అందరికీ రుణమాఫి అయ్యిందన్నారు. అంతకు ముందు పెద్దపల్లి జిల్లా మంథనిలో సెంటిలియన్ సాఫ్ట్ వేర్ కంపనీని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. మంథని ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పిస్తున్న సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభ ఉంటుందన్నారు. చదువుకున్న పిల్లలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనేది మా సంకల్పం అన్నారు. మా మంథని ప్రాంత మేధస్సుకు ప్రపంచ వ్యాప్తంగా పేరుందన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. మంథని లో త్వరలో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు.

# అసమర్థుడి జీవన యాత్రలా రేవంత్ పాలన

(మొదటి పేజీ తరువాయి)

మొదలైందని తెలిపారు. ఫిరాయింపులపై స్పీకర్‌ను కలిసి సుప్రీం కోర్టు తీర్పులను సైతం ఉటంకిస్తూ పిర్యాదు చేశామని చెప్పారు. దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరి మీద డిస్ క్వాలిఫై పిటిషన్ వేసింది కౌశిక్ రెడ్డి అని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ తరపున హైకోర్టు జస్టిస్‌కు కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపండి, చావు డప్పులు కొట్టండి అని నాడు రేవంత్ రెడ్డి మాట్లాడారని కేటీఆర్ అన్నారు. కానీ హైకోర్టు తీర్పు వచ్చిన రోజు అరికెపూడి గాంధీని ఖంఅ చైర్మన్‌గా నియమిస్తూ ప్రకటన చేశారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ ఎలా నియమిస్తారని అని ప్రశ్నిస్తే, పోలీసుల అండతో ఎమ్మెల్యే ఇంటిపై దాడికి దిగారని మండిపడ్డారు. ఈ రకమైన గుండాగిరి పదేళ్లలో ఎప్పుడూ లేదని తెలిపారు. ఫ్యాక్షన్ సినిమాలు తలపించేలా దాడులు చేశారని అన్నారు. రేపు జరగకూడనిది జరిగితే, ఎవరు బాధ్యత వహిస్తారు అని ప్రశ్నించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో ఇప్పటికైనా చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గ్యారెంటీలు అమలు చేయాలని అడిగితే ఇలాంటి హైడ్రామాలు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. పైశాచిక ఆనందం కోసం ఇదంతా రేవంత్ చేస్తున్నాడని అన్నారు. కానీ ఇవన్నీ తిరిగి రేవంత్‌కు తిరిగి చుట్టుకుంటాయని అన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని స్పష్టం చేశారు.పాడి కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసి, పోలీసులే దాడి చేయించారని కేటీఆర్ అన్నారు. దాడి జరిగినప్పుడు ఇక్కడ విధుల్లో విఫలమైన పోలీసులను సస్పెండ్ చేయాలని డీజీపీని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేసి, అర్ధరాత్రి వరకు తిప్పితే, తెలంగాణ ప్రజలు మొత్తం తమ వెంట నిలిచారని అన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే తెలంగాణ ప్రజల పౌరుషం చాటారని అన్నారు. నిన్న మమ్మల్ని హౌస్ అరెస్ట్ చేసి, గాంధీకి రక్షణ కల్పించారని అన్నారు. అదే గాంధీని హౌస్ అరెస్ట్ చేస్తే ఇలాంటి సంఘటనలు జరిగేవి కావని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో పదేళ్లలో శాంతి భద్రతలు అద్భుతంగా నిర్వహించామని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో ఉన్న ప్రజలు అందరూ మా వారే అని స్పష్టం చేశారు. ప్రాంతీయతత్వం మీద దాడులు గతంలో లేవు, ఇప్పుడు ఉండవని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి హైదరాబాద్ ప్రజలు అండగా నిలిచారని, రేవంత్ కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌లో ఎందుకు చేరావని అరికెపూడి గాంధీని నిలదీశారు. దిక్కుమాలిన పిఏసి పదవి కోసం ఇలాంటి మాటలు మాట్లాడేందుకు సిగ్గు ఉండాలని విమర్శించారు.

## ఖైరతాబాద్ వినాయకుడి దర్శనానికి పోటెత్తిన భక్తులు

**- కిటకిటలాడిన మెట్రో రైళ్లు**

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్14:** ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ ప్రయాణికులతో కిటకిటలాడుతోంది. ఖైరతాబాద్ గణేశుడి దర్శనానికి ఎల్బీనగర్, మియాపూర్ నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తుండటంతో మెట్రో స్టేషన్ పరిసరాలు సందడిగా మారాయి. వరుసగా రెండు రోజులు సెలవులు రావడంతో ఖైరతాబాద్ గణేశుడికి భక్తుల తాకిడి పెరిగింది. దీంతో మెట్రో రైలు యాజమాన్యం భక్తులకు ఎలాంటి ఇబ్బందికలగకుండా ఏర్పాట్లు చేస్తోంది. టికెట్ కౌంటర్లు, ఎగ్జిట్ గేట్ల వద్ద రద్దీ పెరగకుండా తగిన చర్యలు చేపట్టింది. క్యూఆర్ కోడ్ టికెట్లకు, కార్డ్ ద్వారా వెళ్లే ప్రయాణికులను వేర్వేరుగా పంపిస్తోంది. స్టేషన్ లోపల ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ద్వారా ముందస్తుగానే టికెట్లు బుక్ చేసుకోవాలని, కార్డులో సరిపడా డబ్బులు లేకపోతే ఎంట్రీ స్టేషన్‌లో రీఛార్జ్ చేసుకోవాలని ప్రయాణికులకు సూచిస్తున్నారు. ఖైరతాబాద్ మెట్రో స్టేషన్‌లో ఉదయం నుంచి గంట గంటకు రద్దీ పెరుగుతుండటంతో మెట్రో యాజమాన్యం అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. టికెట్ కౌంటర్లు, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్లతోపాటు ఎ÷–లాట్ ఫాం వద్ద భద్రతా సిబ్బంది ప్రయాణికులకు తగిన సూచనలు చేస్తున్నారు.

## మజ్లిస్‌కు భయపడుతున్న సిఎం రేవంత్

**- అందుకే విమోచనోత్సవాలకు రావడం లేదు**

**- బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు**



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్14:** మజ్లిస్ ఒత్తిడికి తలొగ్గి సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ విమోచన వేడుకలకు హాజరుకావడం లేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కేంద్రం నిర్వహించే వేడుకలకు ముఖ్యమంత్రి రాకపోవడం విచారకరమన్నారు. సీఎం రేవంత్ విమోచన దినమని ఎందుకు పలకట్లేదని ప్రశ్నించారు. ఈ నెల 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన వేడుకలను నిర్వహించనున్నారు. ఈనేపథ్యంలో పార్టీ నాయకులతో కలిసి ఎంపీ లక్ష్మణ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విమోచన వేడులకు సీఎం రేవంత్ రెడ్డి రాకపోవడంపై మండిపడ్డారు. గత మూడేండ్లుగా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన వేడుకలను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నది. ఈ వేడుకలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా వస్తున్నట్లు బీజేపీ ప్రకటించింది. అయితే హర్యానా, జమ్ముకశ్మీర్ ఎన్నికల నేపథ్యంలో ఆయన ఈ వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా కిషన్‌రెడ్డితోపాటు సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పాల్గొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజాపన దినోత్సవం పేరుతో అధికారికంగా వేడుకలను నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటూ కేంద్ర మంత్రులు అమిత్ షా, గజేంద్రసింగ్ షెకావత్, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ని ఆహ్వానించింది.

## పామాయిల్ రైతులకు భారీ ఊరట

**- ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకం పెంపు**

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్14:** తెలంగాణ పామాయిల్ రైతులకు భారీ ఊరట లభించింది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తిపై ముడి పామాయిల్ దిగుమతిపై 5.5 నుంచి 27.5 పన్ను శాతం పెంచుతూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది.కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు రాష్ట్ర పామాయిల్ రైతుల తరపున మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ముడి పామాయిల్ దిగుమతిపై సుంకం ఎత్తివేయడంతో ఆయిల్‌పామ్ గెలల ధర తగ్గడంతో రైతులు నిరాశ చెందారు. దీంతో కొత్తగా పంట సాగు చేయాలనుకున్న రైతులపై ప్రతికూల ప్రభావం చూపిందని మంత్రి అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, రైతులకు అధిక ధర అందించి రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు లాభసాటిగా తీర్చిదిద్దాలని నిర్ణయించుకున్నట్లు మంత్రి చెప్పారు. కొత్త రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకం తిరిగి విధించి దేశీయ పామాయిల్ రైతులను ఆదుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని లేఖ ద్వారా మంత్రి తుమ్మల కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఇటీవల రాష్ట్రానికి విచ్చేసిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహన్‌కు మంత్రి తుమ్మలతోపాటు ఆయిల్‌పామ్ రైతులు ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి చొరవతో 13న కేంద్రం ముడి పామాయిల్ దిగుమతిపై సుంకం 5.5 నుంచి 27.5 శాతం పెంచుతూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. యిల్‌పామ్ గెలల ధర రూ.1500 నుంచి రూ.1700 వరకు పెరిగితే టన్ను రూ.16,500 దాటే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 44,400 ఎకరాల్లో పామాయిల్ తోటల నుంచి 2.80 లక్షల టన్నుల ఆయిల్ పామ్ గెలల దిగుబడి వస్తుందన్నారు. ఈ దిగుమతి సుంకం పెంపుదల 9,366 మంది ఆయిల్‌పామ్ రైతులకు అదనంగా లబ్ది చేకూరే అవకాశం ఉందని చెప్పారు. పామాయిల్ దిగుమతిపై కేంద్రానికి ఏడాదికి రూ.80 వేల కోట్లు విదేశీ మారక ద్రవ్యం ఖర్చవుతుందని, దిగుమతి సుంకాలు విధిం చడంతో దేశంలో, తెలంగాణలో పామాయిల్ రైతులు ప్రయోజనం పొందుతారన్నారు. అంతేకాకుండా గెలల ధరల పెరుగుదలతో కొత్త రైతులు పామాయిల్ సాగు వైపు మొగ్గు చూపే అవకాశం ఉంటుందన్నారు.

## మాజీ చీఫ్ సెక్రటరీకీ సీఐడీ నోటీసులు



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్14:** వాణిజ్య పన్నుల శాఖ కుంభకోణంలో సీఐడి దర్యాప్తు ముమ్మరం చేసింది. 1400 కోట్ల స్కామ్ జరిగినట్లు సీఐడి అధికారులు గుర్తించారు.వస్తువులు సరఫరా చేయక పోయినా చేసినట్లు, ఫేక్ ఇన్వాయిస్లను సఅష్టించి ఐటీసీని క్లయిమ్ చేసినట్లు వాణిజ్య పన్నుల శాఖ గుర్తించింది. వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసింది. ఈ నేపధ్యంలో మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అడిషనల్ కమిషనర్ కాశి విశ్వేశ్వర రావు, డిప్యూటీ కమిషనర్ శివరాం, ప్రసాద్ లకు సీఐడి నోటీసులు జారీ చేసింది.త్వరలోనే ఈ స్కామ్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను సీఐడి విచారించి స్టేట్ మెంట్ నమోదుకు సిద్ధమవుతుంది. తెలంగాణలో ఐజీఎస్టీ (ఇంటిగ్రేటెడ్ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్) ఎగవేత ద్వారా భారీ మోసం జరిగినట్లు తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ విభాగం పేర్కొంది. ఈ వ్యవహారంపై నమోదైన కేసులో తెలంగాణ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ పేరును ఏ–5గా పోలీసులు చేర్చారు. ఇదే కేసులో ఏ–1గా తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ ఎస్వీ కాశీ విశ్వేశ్వరరావు, ఏ–2గా ఉప కమిషనర్ ఎ.శివరామ్ ప్రసాద్, ఏ–3గా హైదరాబాద్ ఐఐటీ ప్రొఫెసర్ శోభన్ బాబు, ఏ–4గా ప్లాయంటో టెక్నాలజీస్ కంపెనీలు ఉన్నాయి.

## ట్రాఫిక్ వాలంటరీగా ట్రాన్స్ జెండర్స్

**- సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు**

**- మహబూబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు దాసరి ప్రకాష్**



**తొలి అక్షరం/ఇనుగుర్తి,సెప్టెంబర్14:** దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ట్రాన్స్ జెండర్లకు ట్రాఫిక్ వాలంటరీగా ఉపాధి కల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మహబూబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు దాసరి ప్రకాష్ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. హోంగార్డు తరహాలోనే ట్రాన్స్ జెండర్లకు విధులు అప్పగించాలని సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు.దీంతో వారికి కొంత ఉపాధి కల్పించినట్లు అవుతుందనీ,ట్రాఫిక్ నియంత్రణలో కొత్త ప్రయోగానికి నిర్ణయం తీసుకోవడం వల్ల ట్రాఫిక్ నియంత్రణ తో పాటు ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పన లభిస్తుందన్న గొప్ప సంకల్పం సీఎం రేవంత్ రెడ్డి దని ఆయన ఆలోచన విధానానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## నాయకుడి తల్లి ప్రధమ వర్ధంతికి హాజరైన జన సేన సోదరులు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్14:** మడిపల్లి మాజీ ఉపసర్పంచ్ రామలింగం తల్లి వెంకటమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి జనసేన సోదరులు పూలతో ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జనసేన సోదరులకు, మిత్రులకు,కుల బాంధవులకు రామలింగం కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కొండ్లె ఉమేష్,ప్రధాన కార్యదర్శి జక్కుల శంకర్ ప్రసాద్, ఉపాధ్యక్షుడు గట్ల సతీష్,పట్టణ అధ్యక్షుడు చింతల మధు పాల్గొనడం జరిగింది.

## సిఐటియు ఆధ్వర్యంలో వరద బాధితులకు వితరణ

**- నిత్యవసర వస్తువుల పంపిణీ**



**తొలి అక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్14:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద బాధితులను ఆదుకోవాలని సిఐటియు డైమండ్ చేస్తూ మానవతా దృక్పతంతో వరద బాధితులకు ఆదుకోవాలని నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.శనివారం నెల్లికుదురు మండలంలోని రావిరాల గ్రామం అకాల వర్షాలకు ముంపుకు గురైన బాధితులకు తొమ్మిది రకాల వస్తువులను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ మాట్లాడుతూ...వర్షానికి తీవ్ర నష్టానికి గురైనరని వారికి తక్షణమే ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని జిల్లాకు లేని నిబంధాన మానుకోట జిల్లాకు ఎందుకని విమర్శించారు.రావిరాల గ్రామ సర్వం కోల్పోయిన ప్రజా ప్రతినిధులకు సోయిలేదు.నష్ట పోయిన బాధితులకు ప్రభుత్వం కొరివిలు పెట్టడం ఎంతవరకు సమంజామని వారు విమర్శించారు.నిధులు కేటాయించి నష్ట పోయిన ప్రజలందరికీ ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ పంపిణీలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు,జిల్లా నాయకులు నాగన్న,మల్లయ్య,తోట శీను, అంగన్వాడి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్నేహ, బిందు, సంపూర్ణ,సరోజ,సుధాకర్,ఇసంపెల్లి సైదులు, గ్రామస్తులు నరసయ్య,సైదులు,శ్రీను,కర్ణ సుభద్ర, యాకమ్మలు పాల్గొన్నారు.

## అధికారులకు జాతీయ పక్షి నెమలి అప్పగింత

**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్14:** మండలంలోని ఫకీరాతండా గ్రామ శివారు గుట్టలో తండా కు చెందిన భూక్య శంకర్, భూక్య కుమార్, భూక్య తరుణ్ లకు జాతీయ పక్షి నెమలి శనివారం దొరికింది. ఆ నెమలిని స్థానిక పోలీసు స్టేషన్ లో ఎస్సై మాలోతు సురేష్‌కు అప్పగించారు.పారెస్టు అధికారులకు సమాచారం అందించగా తొర్రూర్ ఇన్ ఛార్జ్ రేంజీ అధికారిణీ రేణుక ఆదేశానుసారం పారెస్టు అధికారులు అజ్మీరా సమ్మయ్య, రామారావు, యాదగిరి లకు ఎస్సై అప్పగించారు. పశువైద్యాదికారిచే పరీక్షలు నిర్వహించి అటవీలో వదిలి వేయనున్నట్లు తెలిపారు.



## స్వర్ణ గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిత్య అన్నదానం

**- 15 సంవత్సరం నుంచి మట్టి గణపతి విగ్రహం ప్రతిష్టాపకం**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్14:** స్వర్ణ గణపతి యూత్ అసోసియేషన్ 15వ వార్షికోత్సవ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం నిత్య అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...15 సంవత్సరం నుండి మట్టి గణపతి విగ్రహం ప్రతిష్టకం చేస్తున్నమన్నారు.10రోజులు నిత్య అన్నదానం చేస్తున్నామని తెలిపారు.గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గోపూజ కార్యక్రమం,సహస్ర దిపోత్సవం ప్రత్యేక పూజ తీర్థప్రసాదాలు,పూజ కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్వర్ణ గణపతి యూత్ అసోసియేషన్ టీం కిన్నెర సతీష్,తూర్పాటి జీవన్,మారోజు నరేష్, ముత్తినేని మనీ కుమార్,దస సాయి తేజ, కిన్నెర శ్రీనివాస్,నాల్ల పూర్ణ చందర్,కోశాధికారి కేతిరెడ్డి, ఉపేందర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు తుర్పాటి సాయి చరణ్, సిరికొండ గణేష్,దారం కృష్ణ సాయి,అరుణ డెకరేషన్ కమిటీ సభ్యులు మడత ఉమేష్, మొటం సమ్మయ్య,తొలి అక్షరం తెలుగు దినపత్రిక రిపోర్టర్ పస్తం సాంబ తదితరులు పాల్గొన్నారు.

## ఒక మంచి మానవీయునికి అశ్రునయనాలతో అంతియాత్ర

**- ఈ నాటకంలో విధిదే చివరిపాత్ర**

**- ఇనుగుర్తి గ్రామ ప్రజలకు తాను నోట్లో నాలుకలా మెదిలిన మురళి**

**- ప్రాణ మిత్రుని కోసం గండు నాగన్న ఒక వాక్యం**



**తొలి అక్షరం/ఇనుగుర్తి,సెప్టెంబర్14:** ఈ సృష్టిలో మానవుని జీవితమే ఒక నాటకం ఈనాటకంలో విధిదే చివరిపాత్ర,మనం బ్రతికినంతకాలం సమాజంలో మనతో పాటు ఇతరుల బ్రతుకుకోసం కూడా సొంత పనిని కొంతమాని ఇరుగు పొరుగు వారికి తొడ్పడవోయ్ అంటూ మేటి పెద్దలు చెప్పిన చందంగా మన మంచి మానవత్వము మర్యాద అనేవి మనం ఉన్నప్పుడు కాదు మనం పోయినంక సమాజానికి ప్రజలకు తెలుస్తాయి.ఆవిధంగా ఈరోజు ఒక ప్రవేట్ స్కూల్ లో ఉపాధ్యాయునిగా తను పాఠాలు చెప్పుతూ ఎంతోమంది విద్యార్థినీ, విద్యార్థులను చేదోడు వాదోడుగా ఉంటూ పిల్లలకు వారికి జనరల్ గా సమాజంలో ఎలా బ్రతకాలో కూడా అవగాహన కల్పిస్తూ గ్రామంలో అన్ని కుల సంఘాల, అలాగే అన్ని రాజకియ పార్టీల నాయకులతోఎవరి మాటను కూడా తీసిపోకుండా ఒకమంచి ఆదర్శవంతమైన వ్యక్తిగా ఇనుగుర్తి గ్రామ ప్రజలకు తాను నోట్లో నాలుకలా మెదిలి వారి బార్యా, పిల్లలను వొదిలి అనంత లోకాలకు వెళ్లిన మిత్రుడు విజ్ఞాన్ స్కూల్ మురళి సార్ కు ఘనంగా చివరి సారిగా కన్నీటి వీడ్కోలు పలికిన ఇనుగుర్తి మండల గ్రామ ప్రజలు.వారి అంతిమ యాత్రలో పాడేమోస్తూ అభిమానాన్ని చాటి వారికుటుంబానికి మేమున్నామంటూ పెద్ద ఎత్తున నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,క్లాస్ మెంట్స్,బ్యాచ్ మెంట్స్, బంధువులు,శ్రేయోభిలాషులంతా పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని అలవర్చుకోవాలి

**- గార్ల సొసైటీ చైర్మన్ వడ్ల మూడి దుర్గా ప్రసాద్**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), సెప్టెంబర్14:** ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని అలవర్చుకోవాలని గార్ల సొసైటీ చైర్మన్ వడ్ల మూడి దుర్గా ప్రసాద్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయా యూత్ సభ్యులు, ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం జీ వంచి పల్లి లోని ప్రియదర్శిని యూత్ నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రులలో బాగంగా వడ్ల ముడి బ్రదర్స్ నిర్వహించిన మహా అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడుతూ....భక్తిమార్గంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వడ్లముడినాగేశ్వరరావు,భూక్య నాగేశ్వరరావు,సొసైటీ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ మండా రాము గౌడ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పీఆర్టియు మరిపెడ మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక





**తొలి అక్షరం/మానుకోట,సెప్టెంబర్14:** మానుకోట జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని సీతారాంపురం పాఠశాలలో శనివారం పిఆర్టీయూ మరిపెడ మండల శాఖ 2024-26 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుడితి ఉపేందర్ రెడ్డి, జిల్లా సంఘ అధ్యక్షులు సంక బద్రీనారాయణ తెలిపారు. మండల శాఖ అధ్యక్షుడిగా కీసర రమేష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా లింగాల మహేష్ గౌడ్,గౌరవ అధ్యక్షులుగా గుగులోత్ అర్జున్,అసోసియేట్ అధ్యక్షులుగా జి.వెంకన్న, వి.వెంకటయ్య,మహిళా ఉపాధ్యక్షురాలుగా, ఎస్.రజిత,ఉపాధ్యక్షులుగా జి.వెంకన్న,జి.లెనిన్, మహిళా కార్యదర్శిగా జహెదా బేగం,కార్యదర్శులుగా పి.యా దగిరి,ఎం. భరత్, డి.విజయ్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి,ఎన్నికల అధికారులుగా కె.వెంకట్ రెడ్డి,కె.సంజీవ సంఘ భాధ్యులు డి.లింగయ్య, బి.రాంమోహన్,జి.కరుణాకర్ వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఘనంగా కుంకుమార్చన కార్యక్రమం

**- చిత్త శుద్ధితో పాల్గొన్న మహిళ భక్తులు**

**- స్వచ్ఛత మనో ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్న భక్తులు**

**- కుంకుమ హిందూమతంలో పవిత్రమైన పదార్థం**



**తొలి అక్షరం/ఇనుగుర్తి,సెప్టెంబర్14:** కుంకుమ అర్చనను చిత్తశుద్ధితో నిర్వహించడం వల్ల తమ కోరికలు నెరవేరుతాయని భక్తులు తరచుగా నమ్ముతారు.వారు శ్రేయస్సు,మంచి ఆరోగ్యం, విజయం, ఆనందం ప్రసాదిస్తారని అంటున్నారు అర్చకులు. మండల కేంద్రం లోని కూటికంటి యాకయ్య ఇంటి వద్ద ఉన్న విగ్నేశ్వరుడి వద్ద అధ్యక్షులు పరుపాటి యాకుబ్ రెడ్డి,ఉపాధ్యక్షులు బుర్ర ఉప్పలయ్య ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమార్చన కార్యక్రమంను పూజారి యోగి సమక్షంలో వైభవంగా నిర్వహించారు.ముందుగా కలశ స్థాపన,గణపతి పూజ,పుణ్యాహవచనం,కలశ ఆరాధన అనంతరం కుంకుమార్చన నిర్వహించారు.ఈ పూజ స్వచ్ఛత,బలం,శక్తిని సూచిస్తుంది.కుంకుమ సమర్పించడం ద్వారా భక్తులు తమ జీవితంలోని అడ్డంకులు సవాళ్లను అధిగమించే శక్తిని,ధైర్యాన్ని ప్రసాదించడానికి అమ్మవారి ఆశీర్వాదాన్ని కోరుకుంటారు. పాల్గొనిన మహిళలు మాట్లాడుతూ.... కుంకుమ అర్చన వంటి ఆచారాలు భక్తులు,దేవతతో వ్యక్తిగత సంబంధాన్ని ఏర్పరచుకోవడానికి చేస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు పరుపాటి మహేశ్వరి, బ్రహ్మణపెల్లి వెంకట నర్సమ్మ,పరుపాటి రేణుక, పరుపాటి ఉదయశ్రీ,పరుపాటి శోభ,కూటికంటి కళమ్మ,ఉమ్మగాని రేణుక,ఉమ్మగాని రమ,పరుపాటి సుజాత,భార్గవి,నిరిష, కందునూరి అరుణ, పాల శోభ బుర్ర అశ్విని,కొడకండ్ల రమ-మోహన్ రెడ్డి,కూటికంటి శైలజ-మధు దంపతులు గణపతి పూజలో కూర్చొని గణపతికి రకరకాల ప్రసాదాలు సమర్పించారు.

## గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం

**- ఇద్దరు నిందితులు అరెస్ట్ - తొర్రూర్ సీఐ జగదీష్**



**తొలి అక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్14:** గంజాయి మారక ద్రవ్యాల అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి సారించిందని ఉక్కుపాదం మోపాడం జరుగుతుందని తొర్రూర్ సిఐ జగదీష్ హెచ్చరించారు . శని వారం స్థానిక పోలీసు స్టేషన్లలో ఎస్సై చిర్ర రమేష్ బాబుతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిఐ జగదీష్ మాట్లాడుతూ...నమ్మదగిన సమాచారం మేరకు మహబూబాబాద్ నుండి నెల్లికుదుర్ మీదుగా తొర్రూర్ వైపు ద్విచక్రవాహనం పై గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొవడం జరిగిందన్నారు. (ఒడిశా)రాష్ట్రానికి చెందిన నరేంద్రకీల,బాపన్ రాయి ఇద్దరు నిందితుల నుండి లక్ష ఇరవైఆరువేల ఏడువందల యాభై రూపాయల విలువైన 5కేజీ 70 గ్రాముల నిషేధిత గంజాయి స్వాధీనం చేసుకొని బైక్ ను సిజ్ చేయడం జరిగిందన్నారు.నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కొరకు కోర్టు ముందు హాజరుపరచడం జరిగిందన్నారు.ఈ కేసులో నిందితులను పట్టుకున్న ఎస్సై రమేష్ బాబు, సిబ్బందిని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ అభినందించడం జరిగిందన్నారు.

## ముత్యాలమ్మ వీధిలోని గణపతి ఉత్సవ కమిటీ మహా అన్న ప్రసాద కార్యక్రమం



**తొలి అక్షరం/ఇనుగుర్తి,సెప్టెంబర్14:** గణపతి నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక మండలంలో కొలువుతీరిన గణపతులకు 8వ రోజు శనివారం ఇనుగుర్తి మండలంలోని అయ్యగారి పెల్లిలో ఏర్పాటు చేసిన వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు.మహ అన్న ప్రసాదం దాత బానోతు రజిత మోహన్ ప్రత్యేక పూజలు చేసి మాహా అన్నదానాన్ని నిర్వహించారు. మోహన్ మాట్లాడుతూ....వినాయకుని ఆశీస్సులతో ప్రజలు వ్యవసాయం,వ్యాపారం,విద్యతోపాటు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అన్నారు.ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో కలకాలం తులతూగాలని ఆ దేవుని వెదుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు చీకటి సాయి,గాజుల అఖిల్,బానోతు హరీష్,గాజుల రాజు కుమార్,బానోతు జగదీష్,మాలోత్ చరణ్, తరుణ్,మాలోత్ అఖిల్, దేవేందర్,బానోత్ తన్విక్ తదితరులు పాల్గొన్నారు.ద

## అన్నదానం మహాదానం: మునిసిపల్ చైర్మన్ రామచంద్రయ్య

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్14:** అన్నదానం మహాదానం అని వినాయక మండపాల వద్ద అన్నదానం చేయడం అభినందనీయమని మునిసిపల్ చైర్మన్ రామచంద్రయ్య అన్నారు.శనివారం తొరూర్ డివిజన్ కేంద్రంలోని 11వ వార్డులో స్నేహ పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ.. అందరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు.9రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు.గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంగరి శంకర్, ముద్దసాని సురేష్,కల్లూరి కుశాల్,జంజిరాల మనోహర్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్,యూత్ సభ్యులు మోతె విక్రమ్,తుమ్మ రాజు,రేగొండ రామకృష్ణ,రవి,ఉపేందర్,తాటి జగదీష్, రాజు,మోతె శ్రీను,లక్ష్మణ్,సురేశ్,యూసఫ్ పాష, దిలీప్, గణేష్,శివసాయి,షారుక్,చంద రాజు,పెండెం సతీష్, నరేశ్, సుమన్,జిల్లా సదాశివ,అశోక్,కార్తిక్,మణి గణేష్,బబ్లూ తదితరులు పాల్గొన్నారు.



# వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నప్రసాద వితరణ

**- ఘననాథుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ భక్తులపై...**

**- ముఖ్య అతిథిగా వార్డ్ కౌన్సిలర్ ఊరుకొండ శ్రీనివాస్**



**తొలి అక్షరం/మానుకోట,సెప్టెంబర్14:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని పూల బజార్ సునార్ సంఘము ఆధ్వర్యంలో శనివారం నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ముఖ్య అతిధిగా 7వ వార్డ్ కౌన్సిలర్ ఊరుకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.శాస్త్రోక్తంగా పండితుల వేద మంత్రాల మధ్య విగ్నేశరునికి పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం కౌన్సిలర్ శ్రీనివాస్ మాట్లాడుతూ....అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నిటిలోకెళ్ళ అన్నప్రసాదం విలువైనదని అన్నారు. లాక్షాదికారైనా పూటకు లేనివారికైనా అన్నమే ముఖ్యమని అన్నారు.విఘ్నాలు తొలగించే పార్వతి దేవి ప్రియ పుత్రున్ని పూజించడం ద్వారా విఘ్నాలు తొలగి విఘ్నేశ్వరుని కరుణ కటాక్షాలతో కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సుఖ సంతోశాలతో ఉంతారని,చేస్తున్న వ్యాపారాల్లో లాభ ప్రేక్ష ఉండే విధంగా విఘ్నేశ్వరుని చల్లని చూపులు అందరిపై ఉండాలని కోరారు.పాడిపంటలు సమృద్ధిగా పండి భక్తి శ్రద్దలతో కొలుచుకుంటున్న భక్తులకు ఎల్లప్పుడూ గణేశుడి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నానన్నారు.అనంతరం సునార్ సంఘం గణేశుడి కమిటీ నిర్వాహకులు వార్డ్ కౌన్సిలర్ ఊరుకొండ శ్రీనివాస్ ను శాలువాతో సత్కరించారు.ప్రతి ఏటా విఘ్నేశ్వరుడి మండపం ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత మౌర్య రమేష్, ఆడానియా లాల్ సింగ్,మాలి గోపాల్ సింగ్,మునవర్ వీరన్న,మౌర్య శ్రీను,మౌర్య సతీష్,ఆడానియా ప్రేమ్, ఆడానియా ముకేష్,మాలి ఫుల్ సింగ్,మునవర్ సింకిందర్,భూక్య రవి,బాధవత్ శ్రీనివాస్,తునగర్ సురేష్,మునవర్ రాజేష్,సహదేవుడా నగేష్,మునవర్ అనిల్,సునీల్,మౌర్య రవి,యూత్ రాజేష్,గణేష్, రాకేష్,కాలనీవాసులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో వంట సామాగ్రి పంపిణీ

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్14:**ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నిరాశ్యులైన రాకాసి తండాలో శనివారం రెడ్ క్రాస్ సంస్థ వారు అక్కడ వరద బాధితులకు ప్రతి కుటుంబానికి వంట సామాగ్రి అన్నం తినే ప్లేట్లు గ్లాసులు వంట వండుకునే అన్ని కలిపి ఒక కిట్టుగా వారికి వరద సాయం కింద అందజేసినారు.గత పది రోజులుగా కురిసిన భారీ వర్షాలకు గురై నష్టపోయిన కుటుంబాలకు మేమున్నాము మా వంతు సహాయంగా ఎక్కడ ఏ విపత్తు జరిగినా గాని మా రెడ్ క్రాస్ సంస్థ తనకు తోచిన విధంగా వారి వారి కుటుంబాలకు సహాయం చేస్తుందని ఏ విపత్తు వచ్చినా రెడ్ క్రాస్ సంస్థ ముందు ఉంటుందని ఎక్కడ ఏమి జరిగినా గాని రెడ్ కలర్ సంస్థ అనేది ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తెలియజేశారు.రెడ్ క్రాస్ సంస్థ అధికారులు పాల్గొని వారికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ చంద్రమోహన్ పాజినేని జనార్దన్ రావు,పొట్ల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా అన్నదాన కార్యక్రమం

**- వివిధ రకాల వంటకాలు తయారుచేసిన కాలనీ వాసులు**

**- ఐకమత్యాన్ని చాటిన ఫ్లెక్సీ**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్14:** చిన్నగూడూరు మండల కేంద్రంలోని బొడ్రాయి వీధిలోని శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. వినాయకుని దగ్గర ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు వివిధ వంట రకాలను తయారుచేసి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కాలనీవాసులంతా కలిసి ఐక్యమత్యంతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి భక్తులకు గ్రామస్తులకు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యుగంధర్ రెడ్డి, మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదానమే మహాదానం అన్ని ధానాల్లో కల్ల అన్నదానం మిన్న అని అన్నారు.దైనాందిక జీవితంలో భక్తి పరంపర కొనసాగాలని కోరారు.దీంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలి అని అన్నారు.నవరాత్రులో భాగంగా ప్రతియేటా నిర్వహించే అన్నదానం చెయ్యడం అభినందించతగ్గ విషయమని కాలనీ వాసులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఝాన్సీ,సీనియర్ నాయకులు దశరథం,సీనియర్ జర్నలిస్ట్ గాడి పెల్లి శ్రీశైలం,దొంగరి నరసయ్య,వీరభద్రం, చిన్నగూడూరు మండల నాయకులు బిక్కు నాయక్,మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న,ఉత్సవ కమిటీ సభ్యులు బోయిని యాకన్న ముదిరాజ్,మండల ప్రధాన కార్యదర్శి దాసరి రాజు ముదిరాజ్,మేఘ్య, ఉపాధ్యక్షులు వెంకటియ్య, గౌరీషా,వెంకట్ రాములు,పసనాది వెంకన్న, మాచర్ల వీరన్న,రాంబాబు, యాకన్న,రమేష్, షేక్ రహీం పాషా, కళాకారుడు సైదులు,కళ్యాణ్,దుర్గ,ఉదయ్,భక్తులు పాల్గొన్నారు.



# వరద ముంపు ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్14:** తిరుమలాయపాలెం మండలం లోని వరద ముంపుకు గురైన రావి చెట్టు తండా పరిసర ప్రాంతాలను రావి చెట్టు తండా దగ్గర రెండు జిల్లాలను కలుపుతూ సరిహద్దు ప్రాంతంగా ఉన్నటువంటి బ్రిడ్జిని శనివారం రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షించారు.రావి చెట్టు తండా వద్ద బ్రిడ్జి వరద ప్రవహంలో కొట్టుకుపోయిన బీటీ రోడ్డు నష్టం జరిగిన పరిసర ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు వెంటనే కరెంటు లైన్లు పునరుద్దాలని రోడ్డు మరమ్మతులు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గత ప్రభుత్వంలో కట్టిన బ్రిడ్జిలన్నీ వర్షం తాకిటికి తట్టుకోలేక కుప్పకూలిపోయాయని వీటన్నిటిది తక్షణమే రహదారులు మరమత్తు చేయాలని ఎలక్ట్రిసిటీ కరెంటు మోటార్లకు కూడా రైతులకి లైన్లు వేసి తక్షణమే కరెంటు అందించాలని అధికారులను శ్రీనివాసరెడ్డి సూచించారు.తండాలలో ఏదైతే బీటీ రోడ్లు డొంక రోడ్లు నష్టం జరిగిందో వాటన్నిటిని తక్షణమే పునర్నిర్మించాలని అధికారులకు సూచించారు.ఏమీ ఆలోచించకుండా పనులన్నీటిని ఏవేవైతే హామీలు ఇచ్చినామో ఆ పనులను తక్షణమే పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ వారికి సూచించారు.రైతులు ఎటువంటి ఇబ్బందులు గురి చేయవద్దని కరెంటు లేక ఇబ్బంది పడుతున్నారని కరెంటు డిపార్ట్మెంట్ వారు తక్షణమే రైతులకు కరెంటు అందేలా చూడాలని వారికి సూచనలు చేసినారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పీవీ రామకృష్ణ, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్,ఏవో సీతారాంరెడ్డి,ఎంపీ ఓ సూర్యనారాయణ,విద్యుత్ శాఖ రవికుమార్,రాష్ట్ర మహిళా మాజీ కార్పొరేషన్ చైర్మన్ మద్దినేని బేబీ స్వర్ణకుమారి,కాంగ్రెస్ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి,మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్,మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్,బోడ మంగి లాల్ నాయక్,పొట్ల కిరణ్,యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్,దూదిమెట్ల వెంకట్, పోట్ల కిరణ్,సుమన్ రెడ్డి,బి.కోటి,బి.సిమ్లా నాయక్, లంజపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

**- అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్14:** తిరుమలాయపాలెం మండలం ఏలు వారి గూడెం గ్రామంలో వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలను అందిస్తున్న సందర్భంగా యల్మారెడ్డి కుటుంబ సభ్యులు వారి సతీ సమేతంగా గణనాథుడికి పూజలో పాల్గొని ఉరువడా అంత గ్రామంలో ప్రజలకు ఏ అడ్డంకులు ఏ వ్యాధులు ప్రబలకుండా సుఖ సంతోషాలతో ఉండాలని వెడుకున్నట్లు వారు తెలిపారు.ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని కుల మత బేధం లేకుండా ప్రజలందరూ కలిసి మెలసి ఉండాలని ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలకు ఉండాలని వేడుకోవడం జరిగిందని తెలిపారు.ప్రజలందరూ దైవ సన్మార్గంలో నడిచినట్లయితే శాంతి ముక్తి మార్గం లభిస్తుందని యల్మారెడ్డి జయపాల్ రెడ్డి,యల్మారెడ్డి అశోక్ రెడ్డి కాంగ్రెస్ ఎన్నారై కన్వీనర్ నరేందర్ రెడ్డి అన్నారు.గణేష్ మండపం వద్ద కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అన్ని దానాలలో అన్నదానం గొప్పదని తెలిపారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దేవరం దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ....ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అదేవిధంగా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ అన్న ప్రసాదాన్ని గ్రామ ప్రజలతో పాటు చుట్టుప్రక్కల ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. యువత కూడా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. కుల మతాలకతీతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవాటవుతుందని గ్రామంలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ లోక కళ్యాణార్థం క్షేమం కోసం పూజలు అన్నదనాల్లో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవరం దేవేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు కంచల భద్ర రెడ్డి,మద్దికుంట్ల యమునా రెడ్డి,ముదిరెడ్డి వీరారెడ్డి,యల్మారెడ్డి వెంకట్రెడ్డి, మద్దికుంట్ల మధుసూదన్ రెడ్డి,గుగులోత్ భాస్కర్, గుగులోత్ నరసింహ,కోసూరి బుచ్చయ్య,మద్దికుంట్ల గోవిందరెడ్డి,చింత రెడ్డి,రఘురాం రెడ్డి,బాలిని వినోద్ కుమార్,గుగులోత్ బావ్ సింగ్,పడిశాల వెంకన్న, గుగులోత్ రవీందర్,పూసపాటి ముత్తయ్య,గాజుల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# టీపీటీఎఫ్ మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్14:** తెలంగాణా ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) నర్సింహులపేట మండల కమిటీని శనివారం ఎన్నుకున్నారు.మండల నూతన అధ్యక్షులుగా క్రాంతికుమార్, మండల ప్రధానకార్యదర్శిగా ఎనమాల శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ మాట్లాడుతూ..టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరంతరం పని చేస్తామని వారు పేర్కొన్నారు.మా ఎన్నికలకు సహకరించిన సీనియర్ నాయకులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం,జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి లు హాజరై ప్రసంగించారు. ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న డి.ఎ. విడుదల కోసం టీపీటీఎఫ్ పనిచేస్తుందని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం డి.ఎ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పది: బిట్టు నాగేశ్వరరావు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్14:** అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని తెలంగాణ రాష్ట్ర వికాస్ సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు అన్నారు.శుక్రవారం గణేష్ నవరాత్రుల్లో భాగంగా పెన్ పహాడ్ మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో ఎస్సీ కాలనీలో కత్తి ఉపేందర్ ఇంటి పక్కన ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదా కార్యక్రమాన్ని ప్రారంభించారు.అన్నదానం భక్తుల అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....గత కొన్ని సంవత్సరాలుగా ఎస్సీ కాలనీలో వినాయక విగ్రహాలు నెలకొల్పడంతో ఎంతో ఆనందదాయకమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జడ వీరయ్య,ఎరకల శేఖర్,బిట్టు రాంబాబు, గుంజ దుర్గాప్రసాద్,మసనం నిఖిల్,రేపల్లె గణేష్,కందుల మహేష్,గుగ్గిళ్ళ రాకేష్,గుగ్గిళ్ళ శాంతి,గుగ్గిళ్ళ గోవర్ధన్,జిల్లపల్లి కిరణ్,నన్నెపంగా శ్రీను వీరయ్య,కత్తి మహేష్,గుగ్గిళ్ళ హుస్సేన్, సైదయ్య,కత్తి ఉపేందర్,కత్తి గురవయ్య,సుజాత,మానస, ప్రియదర్శిని,శ్రావణి,మాధవి,మసనం మధు,నన్నే పగ మనోజ్,పల్లేటి వెంకన్న,జిల్లా శ్రీను,వెంకన్న,మాతంగి అరవిందు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# టాటా కంపెనీ నూతన మోడల్స్ టాటా కరవ్ వాహనాన్ని విడుదల చేసిన ఎమ్మెల్యేలు







**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్14:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శనివారం ములుగు రోడ్డులోని టాటా మోటార్స్ షోరూమ్ లో టాటా కంపెనీ నూతన మోడల్స్ టాటా కరవ్ పెట్రోల్,డీజిల్ వేరియంట్ మోడల్ వాహనాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి,వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకటరాం రెడ్డి లతో కలిసి విడుదల చేశారు. అనంతరం కిషన్ పురాలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న మీనాక్షి బేకరిని ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.

# ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సి రెడ్డిలను కలిసిన ప్రభ్యుత్వ అధికారులు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్14:** తొర్రూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సి రెడ్డి లను నూతన జనగామ జిల్లా డిఆర్డిఎ పిడి నాయక్ వాడి వసంత పాలకుర్తి మండల వ్యవసాయశాఖ అధికారి శరత్ చంద్రలు కలిశారు.



## గణపతి నవరాత్రులలో కుంకుమ పూజ

● మాజీ ఎంపిపి కలిగేటి కవిత లక్ష్మణ్



**తొలి అక్షరం/రామడుగు, సెప్టెంబర్ 14 :** రామడుగు మండలంకోరుటపల్లి గ్రామంలో యువత నిర్వహించినటువంటి గణపతి మండపం లో రామడుగు మాజీ ఎంపీపి కలిగేటి కవిత లక్ష్మణ్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ అన్న ప్రసన్న కార్యక్రమం చేశారు ఈ యొక్క కార్యక్రమంలో నిర్వాహకులు నేల్లి అనిల్ నేల్లి అరవింద్ గంగిపల్లి సాయికుమార్ దురిసేటి మని కటుకూరు అజయ్ పూజారి కట్ట భాస్కర్ శ్రీనివాస్ కొరటపల్లి గ్రామ మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మేటి సమ్మి రెడ్డి అంతిమ యాత్రలో పాల్గొన్న మంత్రి,ఎమ్మెల్యే...



**తొలి అక్షరం/జమ్మికుంట, సెప్టెంబర్ 14:** హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంటలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ. అనంతరం సమ్మిరెడ్డి అంతిమ యాత్రలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ కార్యకర్తలు.

## కుల గణనపై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం..

- సమగ్ర కుల గణనను వెంటనే ప్రారంభించాలి

- బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు

తాటిపాముల వెంకట్రాములు

**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 14:** రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం కాలయాపనచేయకుండా సత్వరమే సమగ్ర కుల గణన చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బిసి కులగణన పై రాష్ట్ర హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును ఆయన స్వాగతించారు. బీసీ కులాల తో పాటు అన్ని కులాల జనాభా లెక్కలు సమగ్రంగా తేల్చాలన్నారు . తద్వారానే సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాలలో అన్యాయానికి గురైన వెనుకబడిన కులాలకు సామాజిక న్యాయం సక్రమంగా జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ఎలాంటి మినహాయింపు లేకుండా తప్పకుండా అమలుపరచాలన్నారు. అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వం బీసీలను నిర్లక్ష్యం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు తగ్గించినందువల్లనే అధికారాన్ని కోల్పోయిందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తరువాతనే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనట్లయితే బీసీల ఉద్యమాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని వెంకట్రాములు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాజకీయాలకు అతీతంగా బీసీలు ఐక్యంగా సంఘటితమై రాజ్యాధికారంలో న్యాయమైన వాటా సాధించ డానికి సమరశీల పోరాటాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.



## దేశ సమగ్రతను కాపాడే పార్టీ బీజేపీ

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రామ్మోహన్ రెడ్డి



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్, సెప్టెంబర్14:** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశం తొర్రూర్ పట్టణంలో స్థానిక పార్టీ కార్యాలయంలో తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ సభాధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.ఈసమీక్షా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సభ్యత్వ నమోదు పై సమీక్ష నిర్వహించారు.అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశ సమగ్రతను కాపాడే పార్టీ బీజేపీ మాత్రమేనని, ప్రపంచంలో అత్యదిక సభ్యులు కలిగిన పార్టీగా బీజేపీ ఆవిర్భవించిందని తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశాన్ని అభివృద్ధిలో ప్రజా సంక్షేమంలో ప్రథమ స్థానంలో నిలపడానికి భారతీయ జనతా పార్టీలో సభ్యులమై వికసిత భారతన్ని నిర్మిద్దాం,రాబోయే రెండు నెలలు కార్యకర్తలందరూ కష్టపడి సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని చేరుకోవాలని పిలుపునిచ్చారు.కింది స్థాయిలో ప్రజాప్రతినిధులను గెలిస్తేనే పార్టీ బలం పెరుగుతుంది.ప్రజలను నేరుగా కలిసే అవకాశం ఉన్న సమయం సభ్యత్వనమోదు కార్యక్రమం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడం ద్వారా పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీని మరింత బలోపేతం చేసుకోవచ్చని దానికి పార్టీ సభ్యత్వాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.బీజేపి విజయవంతం కోసం కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సభ్యత్వ నమోదు జిల్లా సహ ప్రముఖ్ దొంగరి మహేందర్, నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్,తొర్రూరు రూరల్ మండలం అద్యక్షుడు బొచ్చు సురేష్,కస్తూరి పులేందర్,శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు సహ ప్రముఖ్ లు పైండ్ల రాజేష్,మంగళపల్లి యాకయ్య,రాయపురం రాజకుమార్,కాగు నవీన్,గట్టు రాంబాబు,వినయ్ శర్మ,పప్పుశెట్టి సంతోష్, కుమ్మరికుంట్ల శివ,శ్రీకాంత్,భాస్కర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నవయువ సేవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా హెూమం అన్నదానం కార్యక్రమం



**తొలి అక్షరం/ పాపన్నపేట, సెప్టెంబర్14:** పాపన్నపేట మండల కేంద్రం పాపన్నపేటలో నవయువ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద శనివారం అట్టహసంగా హెూమం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అర్చకులు దిగంబర శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.అన్నదాతగా గ్రామానికి చెందిన దర్జీ శ్రీహరి సహకారం అందించారు.ఇందులో భాగంగా యూత్ సభ్యులు,స్థానికులు,సురేందర్ సింగ్,సాయివికాస్, విక్రమ్ రాజు,ఆంజనేయులు,సాయిప్రశాంత్,నితిన్, కృష్ణ,శివశంకర్,శ్రీనివాస్,గజవాడ రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), సెప్టెంబర్14:** 15న మధ్యాహ్నం 12 గంటలకుగణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యాలతో నిశ్చింతగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విగ్నేశ్వరుడికీ అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించి,మహా అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమండ్ల యశస్విని రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రారంభించనున్నారు. కవున నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,అనుబంధ సంఘాల నాయకులు,యూత్ నాయకులు మహిళ నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాధుని కృపకు పాత్రులు కాగలరని తెలియజేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు అన్నదాన కార్యక్రమం

- ఘనంగా సాత్విక్ పుట్టినరోజు వేడుకలు




**తొలి అక్షరం/మరిపెడ,సెప్టెంబర్14:** మరిపెడ మండలం బీచ్ రాజు పల్లి మహబూబాద్ జిల్లా మాజి గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు,మంజుల తనయుడు సాత్విక్ రావు పుట్టిన రోజు సందర్భంగా మరిపెడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో దాదాపు 25 మంది పేషెంట్లకు అన్న దానం చేసిన మరిపెడ మండల సోషల్ మీడియా వారియర్స్ చిదుముల సంతోష్,పట్ల వంశీ వారితో పాటు ఇన్ఫ్లుయేన్సర్ గంగరబోయిన రఘు,సంతు, కార్తీక్,చందూ తదితరులు పాల్గొన్నారు.



## మహా గణపతుల నిమజ్జనం పట్ల అందరు సంసిద్ధంగా ఉండాలి

- హనుమకొండలో వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, మేయర్

- వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), సెప్టెంబర్14:** మహా నగరంలో కొలువుదీరిన మహా గణపతుల నిమజ్జనం పట్ల అందరు సంసిద్ధంగా ఉండాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.శనివారం నగర మేయర్ గుండు సుధారాణి,ఇరిగేషన్ అధికారులతో కలిసి హనుమకొండ 10వ డివిజన్ పద్మాక్షమ్మ గుండం మరియు 49వ డివిజన్ బంధం చెరువుల వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సంధ్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ట్రాఫిక్ సమస్య లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.నిమజ్జన పరిసర ప్రాంతాల్లో నిఘా నేత్రాలు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.చిన్న గణపతులను నేరుగా వేసుకునే విధంగా మెట్ల మార్గం కల్పించాలన్నారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా ముందస్తు చర్యలు తక్షణమే చేపట్టాలని తెలిపారు.సిద్దేశ్వర బండ్ చుట్టూ తాత్కాలిక ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు.భారీ గణపతులు ఏర్పాటు చేసిన క్రమంలో నిమజ్జనాల వద్ద భారీ వాహనాలు(క్రైన్)లు అందుబాటులో ఉంచాలని తెలిపారు.బంధం చెరువు అన్యాక్రాంత భూముల నివేదికలు అందించాలని ఆదేశించారు.చెరువులను కబ్జాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అధికారులు చెరువు శిఖం భూములపట్ల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.రానున్న రోజుల్లో హైడ్రా మాదిరి వాడ్రా రానున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు ఉన్నారు.

## టిఆర్ఎస్ నాయకుల ఇష్ట రాజ్యం

- కార్యదర్శి నోటీసులు ఇచ్చిన పనిచేస్తున్నారు - అధికారులు స్పందించారు - జిల్లా ప్రధాన కార్యదర్శిలింగారెడ్డి



**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్14:** నర్సింహులపేట మండలంలోని పడమటి గూడెం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నోటీస్ ఇచ్చినా కూడా బిఆర్ఎస్ నాయకులు పనిచేయడం జరుగుతుంది.యుపిఎస్ స్కూల్ ముందు అక్రమ కట్టడాన్ని గ్రామ కార్యదర్శి నోటీసు ఇచ్చిన కూడా ఎంపీడీవో ఆదేశాల మేరకు కొంతమంది బి ఆర్ ఎస్ నాయకులు పిల్లర్స్ నోటీస్ అంటించిన దానిని చింపి రోడ్డుమీద పడేశారుదాన్ని చింపి చేస్తున్నారు ఇంత అక్రమాలు జరుగుతున్న అధికారులు ఏ మాత్రం పట్టింపు లేదని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్రి లింగారెడ్డి అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ కట్టడాన్ని ఆపించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు లేనియెడల కలెక్టర్ వినతి పత్రం అందజేస్తామని ఆయన హెచ్చరించారు.

## భక్తులకు అన్నదాన కార్యక్రమం

- పూల బజార్‌లో అన్నదానం

- విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ భక్తులపై ఉండాలి

- ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలి

- వార్డ్ కౌన్సిలర్ ఊరుకొండ శ్రీనివాస్

**తొలి అక్షరం/మరిపెడ,సెప్టెంబర్14:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని పూల బజార్ సునార్ సంఘము ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథిగా 7వ వార్డ్ కౌన్సెలర్ ఊరుకొండ శ్రీనివాస్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం వారు విగ్నేశ్వరుని పూజించడం ద్వారా విఘ్నాలు తొలగి విఘ్నేశ్వరుడు కరుణ కటాక్షాలతో కుటుంబ సభ్యులు ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషంగా ఉండాలని,చేస్తున్న వ్యాపారాల్లో లాభ ప్రేక్ష ఉండే విధంగా విఘ్నేశ్వరుని చల్లని చూపులు అందరిపై ఉండాలని కోరారు. పాడిపంటలు సమృద్ధిగా పండి భక్తి శ్రద్దలతో కోలుచుకుంటున్న భక్తులకు ఎల్లప్పుడూ గణేశుడి ఆశీస్సులు ఉంటాయన్నారు.అనంతరం సునార్ సంఘం గణేశుడి కమిటీ నిర్వాహకులు వార్డ్ కౌన్సిలర్ ఊరుకొండ శ్రీనివాస్ కు శాలువాతో సత్కరించారు.ప్రతి ఏటా విఘ్నేశ్వరుడి మండపం ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత మౌర్య రమేష్,ఆడానియా లాల్ సింగ్,మాలి గోపాల్ సింగ్,మునవర్ వీరన్న,మౌర్య శ్రీను,మౌర్య సతీష్,ఆడానియా ప్రేమ్,ఆడానియా ముకేష్,మాలి పుల్ సింగ్,మునవర్ సింకిందర్,భూక్య రవి,బాధవత్ శ్రీనివాస్,తునగర్ సురేష్,మునవర్ రాజేష్,సహదేవుడా నగేష్,మునవర్ అనిల్,సునీల్,మౌర్య రవి,యూత్ రాజేష్,గణేష్,రాకేష్, కాలనీవాసులు,మహిళా భక్తులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.





# 'మట్కా' సెట్స్ లో మాస్ అవతార్ లో మెగా ప్రిన్స్

కరుణ కుమార్ దర్శకత్వంలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ఒక ప్రాజెక్ట్ ని ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ చిత్రానికి మూవీ మేకర్స్ 'మట్కా' అనే టైటిల్ ని లాక్ చేసారు.

ఈ పాన్-ఇండియన్ చిత్రంలో మీనాక్షి చౌదరి మరియు నోరా ఫతేహి కథానాయికలగా నటిస్తున్నారు. 1958 నుండి 1982 వరకు 24 సంవత్సరాల పాటు సాగే కథ కారణంగా వరుణ్ తేజ్ మట్కాలో ఇప్పటి వరకు అత్యంత సవాలుగా ఉండే పాత్రను పోషిస్తున్నాడు. ఈ చిత్రం వరుణ్ తేజ్ పాత్ర యొక్క యవ్వనం నుండి వృద్ధాప్యం వరకు ప్రయాణాన్ని ప్రదర్శిస్తుంది. ఈ పీరియాడికల్ డ్రామా భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది.ఈ సినిమా హైదరాబాద్‌లోని రామానాయుడు ఫిల్మ్ సిటీ (%=ఖీజ%)లో చివరి షెడ్యూల్‌ను జరుపుకుంటోంది. తాజాగా ఈ సినిమా సెట్స్ నుండి వరుణ్ తేజ్ పిక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ పిక్ లో నటుడు మాస్ అవతార్ లో కనిపిస్తున్నాడు. ఈ యాక్షన్ సీక్వెన్స్ సినిమాకి హైలైట్ గా నిలుస్తుంది అని సమాచారం.మట్కా ఒక పీరియడ్ మరియు యాక్షన్-ప్యాక్డ్ చిత్రంగా రూపొందుతోంది. డీటైలింగ్ మరియు ప్రామాణికతపై దృష్టి సారించి, చిత్రానికి రెట్రో టచ్ ఇవ్వడానికి టీమ్ తీవ్రంగా కృషి చేస్తోంది. ఈ చిత్రంలో నవీన్ చంద్ర, అజయ్ ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజయ్, పి రవిశంకర్ మరియు ఇతరులు కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. టెక్నికల్ క్రూలో జివి ప్రకాష్ కుమార్ మ్యూజిక్ కంపోజర్, ఎ కిషోర్ కుమార్ సినిమాటోగ్రాఫర్, కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్ గా ఉన్నారు. వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై డా.విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీత దర్శకుడు.

# అదృష్టం కలిసిరాని అందాల ముద్దుగుమ్మ..

తొలి చిత్రంతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది. అలాగే ఫస్ట్ మూవీతోనే తెలుగు ఇండస్ట్రీలో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. టాలీవుడ్ లో చేసింది రెండు చిత్రాలు మాత్రమే అయినా అడియన్స్ హృదయాలను గెలుచుకుంది.దక్షిణాదిలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. తనే రితికా సింగ్.తొలి చిత్రంతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది. అలాగే ఫస్ట్ మూవీతోనే తెలుగు ఇండస్ట్రీలో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. టాలీవుడ్ లో చేసింది రెండు చిత్రాలు మాత్రమే అయినా అడియన్స్ హృదయాలను గెలుచుకుంది. దక్షిణాదిలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. తనే రితికా సింగ్.1994లో ముంబైలో జన్మించిన హీరోయిన్ రితికా సింగ్. కేవలం కథానాయిక మాత్రమే కాదు.. మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారిణి. 2009లో భారతదేశం తరపున ఆసియన్ ఇండోర్ గేమ్స్, సూపర్ ఫైట్ లీగ్ పోటీల్లో పాల్గొంది. ఆ తర్వాత నటనపై ఆసక్తితో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది.2012లో ఇరుదుచుట్రు అనే తో సినీ ప్రపంచంలోకి తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత విక్టరీ వెంకటేశ్ సరసన గురు తో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ తో రితికా తన అద్భుతమైన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది.ఆ తర్వాత రాఘవా లారెన్స్ నటించిన శివలింగ లో నటించింది. అయితే నటనపరంగా మంచి మార్కులు కొట్టేసిన రితికా.. ఆ తర్వాత సరైన హిట్ అందుకోలేదు. ఈ బ్యూటీకి తెలుగులో అంతగా అవకాశాలు రాలేదు.ఇన్ కార్, పిచ్చుకారెన్ 2, వనంగ ముడి, కొలై, కింగ్ ఆఫ్ కొత అనే లతో అలరించింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటున్న రితికా.. ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫోటోస్ షేర్ చేస్తుంది.





# అలాంటి సీన్స్ చేయడం అంత ఈజీ కాదు'..

## మాళవిక మోహనన్..

ఇటీవలే తంగలాన్ తో సూపర్ హిట్ అందుకుంది హీరోయిన్ మాళవిక మోహనన్. ప్రస్తుతం చేతినిండా లతో చాలా బిజీగా ఉంది ఈ ముద్దుగుమ్మ. తెలుగుతోపాటు హిందీ చిత్రపరిశ్రమలోకి కూడా ఎంట్రీ ఇస్తుంది.యుధ్రా మూవీతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి తెరంగేట్రం చేస్తుంది మాళవిక. అయితే ఇందులో కొన్ని రొమాంటిక్ సన్నివేశాల్లో నటించింది. తాజాగా అలాంటి సీన్స్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రొమాంటిక్ సీన్స్ చేయడం అంత సులభం కాదన్నారు.రొమాంటిక్ సీన్స్ చిత్రీకరించేటప్పుడు ఏ సెట్ లోనైనా అందుకు సంబంధించిన కో ఆర్డినేటర్ ను నియమిస్తున్నారు. నటీనటులు ఆ సీన్స్ చేసేముందు ఇబ్బందిపడకుండా ఎలా యాక్ట్ చేయాలో వారు చెబుతుంటారు. అది చాలా మంచి నిర్ణయం.కానీ సాథియా సాంగ్ గురించి చెప్పినప్పుడు నేను, సిద్ధాంత్ చాలా కంగారుపడ్డాం. మేము చేయగలమా అని సందేహపడ్డాం. సముద్ర తీరం, చలి ఎక్కువగా ఉంది. దీంతో తొందరగా షూట్ కంప్లీట్ చేయాలని డైరెక్టర్ చెప్పినట్లు చేసేశాం.ల్లో రొమాంటిక్ సీన్స్ చేయడం అంత సులభం కాదు. నటీనటుల మధ్య మంచి అనుబంధం ఉండాలి. సౌకర్యవంతమైన వాతావరణం కూడా ఉండాలి అంటూ చెప్పుకొచ్చింది మాళవిక. ఈ చిత్రం సెప్టెంబర్ 20న విడుదల కానుంది.



# పుష్ప-2కు అక్టోబరే డెడ్‌లైన్!

చిత్రీకరణతో పాటు కొనసాగుతున్న పోస్ట్ ప్రొడక్షన్ పనులు

'పుష్ప' చిత్రంతో పాన్ ఇండియా హీరోగా గుర్తింపు తెచ్చుకున్నారు హీరో అల్లు అర్జున్. సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం దేశవ్యాప్తంగా సినీ ప్రేమికుల మెప్పు పొందిన సంగతి తెలిసిందే.

తాజాగా అల్లు అర్జున్-సుకుమార్ కలయికలో ఈ చిత్రానికి సీక్వెల్‌గా పుష్ప-2 ది రూల్ వస్తోంది. మొదటగా ఈ చిత్రాన్ని ఆగస్టు 15న విడుదల చేయాడానికి ప్లాన్ చేశారు. అయితే చిత్రీకరణతో పాటు నిర్మాణానంతర పనులు బ్యాలెన్స్ ఉండటంతో మేకర్స్ డిసెంబరు 6కు వాయిదా వేశారు. ఇటీవల ఈ చిత్రం నుంచి విడుదల చేసిన రెండు పాటలు, టీజర్‌కు వచ్చిన అనూహ్య స్పందన చిత్రంపై మరింత అంచనాలు పెంచేశాయి. అయితే డిసెంబరు 6న విడుదల లక్ష్యంగా ఈ చిత్రం షూటింగ్‌తో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ హైదరాబాద్‌లోని ఆర్ఎఫ్‌సీలో జరుగుతోంది. చిత్రంలోని ముఖ్యతారలంతా పాల్గొంటున్న కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఇవి ఈ చిత్రంలో మేజర్ హైలైట్‌గా ఉంటాయని యూనిట్ సభ్యులు అంటున్నారు. కాగా, ఈ చిత్రం షూటింగ్‌ను వచ్చే నెల 15లోగా పూర్తిచేయాలని దర్శక, నిర్మాతలు లక్ష్యంగా పెట్టుకున్నారు. దాదాపుగా అక్టోబర్ 15 నాటికి చిత్రీకరణ పూర్తవుతుందనే విశ్వాసంతో ఉన్నారు. ఇక అక్టోబరు మూడో వారం నుంచి ప్రమోషన్స్‌ను ప్లాన్ చేస్తున్నారని తెలిసింది. మైత్రీ మూవీ మేకర్స్ అండ్ సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

# ఐఫా ఉత్సవానికి రామ్ చరణ్

IIFA 2024 ఉత్సవానికి రంగం సిద్ధమవుతోంది. ఈ ఉత్సవంలో సినీపరిశ్రమలకు చెందిన దిగ్గజాలు పాల్గొననున్నారు. ముఖ్యంగా టాలీవుడ్ నుంచి మెగాస్టార్ చిరంజీవి, నటసింహ నందమూరి బాలకృష్ణ తదితరులు సెప్టెంబర్ 27న అబుదాబి యస్ ఐలాండ్‌లో జరగనున్న ఈ వేడుకలో పాల్గొననున్నారు. రామ్ చరణ్ గౌరవ అతిథిగా ఈవెంట్‌కి ప్రత్యేకతను ఆపాదించనున్నారు. దీంతో ఒకే ఈవెంట్లో మెగాస్టార్ - మెగా పవర్ స్టార్ ఇద్దరినీ ఒకే ఫ్రేమ్‌లో వీక్షించేందుకు అభిమానులకు అవకాశం ఉంది. అలాగే సమంతా రూత్ ప్రభుని సత్కరించనున్నారు. %-%ఉమెన్ ఆఫ్ ది ఇయర్ ఇన్ ఇండియన్ సినిమా%-% అవార్డు సమంతకు దక్కనుంది. తనకు ఈ గౌరవం ఇచ్చినందుకు IIFA ఉత్సవానికి నటి సమంత కృతజ్ఞతలు తెలిపింది. ఆస్కార్-విజేత సౌండ్ డిజైనర్ రసూల్ పూకుట్టి, సినిమాటోగ్రాఫర్ రవి వర్మన్, ప్రఖ్యాత ఆర్ట్ డైరెక్టర్ తోట తరణి వంటి ప్రముఖులను ఈ వేదికపై సత్కరిస్తారు. వీరంతా భారతీయ సినిమా దృశ్య, శ్రవణ అనుభవాన్ని రూపొందించడంలో కీలక పాత్రలు పోషించారు. అబుదాబిలోని యాస్ ఐలాండ్‌లో స్టార్-స్టడెడ్ నైట్ ఈవెంట్ కోసం సర్వసన్నాహకాల్లో ఉంది. ఈ ఉత్సవం భారతీయ సినీపరిశ్రమలోని ప్రముఖులు, సౌత్ సినిమా నుండి సూపర్ స్టార్‌లతో విలక్షణ వేడుకగా మారనుంది. వేదికపై నిప్పులు చెరిగే ఆకర్షణీయమైన ప్రదర్శనలు ఉండనున్నాయి. IIFA ఉత్సవ వేదిక దక్షిణ భారత సినిమా అత్యుత్తమ ప్రతిభతో ఒక అద్భుతమైన సమావేశ మందిరంగా మారనుంది. తాజాగా ఐఐఎఫ్ఏ ఉత్సవ ఇన్ స్టా లో రామ్ చరణ్ స్టన్నింగ్ అప్పియరెన్స్ ఉంటుందన్న ప్రకటన అభిమానలను మరింత ఉత్సాహపరుస్తోంది. ఇదే వేదికపై బాలీవుడ్ తారలు: ఈ వేడుకలో ఐశ్వర్యరాయ్ బచ్చన్, మణిరత్నం వంటి దిగ్గజాలు సందడి చేయనున్నారు. ఈ లైనప్‌లో యూనివర్సల్ హీరో కమల్ హాసన్, చియాన్ విక్రమ్, శివ కార్తికేయన్, రిషబ్ శెట్టి, నివిన్ పౌలీ, సింబు వంటి స్టార్‌లు కూడా ఉన్నారు. దక్షిణ భారత సినిమా గొప్పతనాన్ని వైవిధ్యాన్ని వీరంతా ప్రదర్శించిన ఘనులు.ఈ ఈవెంట్ సృజనాత్మకత, ప్రతిభ, సాంస్కృతిక వారసత్వం తాలూకా శక్తివంతమైన ప్రదర్శనగా ఉంటుంది. ఇది చిరస్మరణీయ క్షణాలతో నిండిన అందమైన రాత్రిగా నిలుస్తుంది.

